# అనుబంధపు పాఠాలు



పౌలు కాలములోని రోమా సామ్రాజ్య

# అపొస్తలుడైన పౌలు

*"యేసు క్రీస్తు దాసుడును, అపొస్తలుడుగా నుండుటకు పిలువబడినవాడును, దేవుని సువార్త నిమిత్తము ప్రత్యేకింపబడినవాడునైన పౌలు" (రోమీయులకు 1:1).*

*"దేవుని చిత్తమువలన క్రీస్తు యేసు అపొస్తలుడైన పౌలు" (కొలొస్సయులకు 1:1).*

పౌలు పూర్వ చరిత్రలో గ్రీకు సంస్కృతి, రోమా పౌరసత్వము (అపొస్తలుల కార్యములు 16:37; 22:25), మరియు యూదా మతము (గలతీయులకు 1:14) కలిసియున్నవి. ఆయన బెన్యామీను గోత్రమునకు సంబంధించిన హెబ్రీయుడు (ఫిలిప్పీయులకు 3:5), పరిసయ్యుల సంతతిలో పుట్టిన పరిసయ్యుడు (అపొస్తలుల కార్యములు 23:6). ఆయన పుట్టుకతోనే రోమా పౌరుడు, గనుక ఆయన రోమా దేశ హక్కులు మరియు ప్రత్యేకార్హతలు కలిగియుండెను. ఆయన తార్సువాడు, అది రోమా సామ్రాజ్యమునకు చెందిన కిలికియలోని ఒక గొప్ప పట్టణము (అపొస్తలుల కార్యములు 21:39; 22:3), మధ్యధరా సముద్రమునకు ఈశాన్య దిశలో అదొక జిల్లా. తార్సులో పేరుప్రఖ్యాతులు గాంచిన ఒక విశ్వవిద్యాలయము ఉండినందునుబట్టి, ఏథెన్సు మరియు అలెగ్జాంద్రియా మాత్రమే పాండిత్యము మరియు సంస్కృతి గల ఉన్నతమైన పట్టణములుగా గుర్తింపు పొందియుండెను. ఒక వ్యాపార కేంద్రముగా, తార్సు పట్టణము మేక వెంట్రుకలతో తయారు చేయబడిన వస్త్రములకు పేరుగాంచినది. బహుశా పౌలు డేరాలు కుట్టు పనితనము మరియు వ్యాపారము నేర్చుకొన్నది ఇక్కడే అయియుండవచ్చును (అపొస్తలుల కార్యములు 18:3).

ప్రఖ్యాతిగాంచిన అధ్యాపకుడు గమలీయేలు, యూదుల ధర్మశాస్త్రములో ప్రవీణుడైనవాడును ఏడుగురు గొప్ప యూదీయ రబ్బీలలో ఒకడునైనవాడు, పౌలుకు మతసంబంధమైన విషయములను బోధించుచుండిన గురువై యుండెను (అపొస్తలుల కార్యములు 22:3). మంచి భవిష్యత్తుగల యౌవ్వన పరిసయ్యుడుగాను ఒక సంఘమును హింసించుటలో నాయకత్వము వహించినవాడుగాను (అపొస్తలుల కార్యములు 8:3), మొదటి క్రైస్తవ హతసాక్షియైన స్తెఫను రాళ్లతో కొట్టి చంపబడినప్పుడు పౌలు అచ్చటనే యుండెను మరియు స్తెఫను చావునకు సమ్మతించాడు (అపొస్తలుల కార్యములు 7:58; 8:1, 2). ఆయనలోని ఆసక్తి సంఘము యెడల ఆయన కనుపర్చుచుండిన తీవ్రమైన వ్యతిరేకతలోనూ బయలుపర్చబడినది, ఈ ఆసక్తిని ఆయన ఇతర ఏ యూదా నాయకుని కంటెను అత్యంత తరచుగా చూపించుటలో బయలుపర్చబడినది.

క్రైస్తవులను హింసించుటకు విదేశములలో నున్న పట్టణములకు సహితము ప్రయాణమై వెళ్లునంతగా పౌలు తనను తాను అంకితము చేసికొనినవాడై యుండెను (అపొస్తలుల కార్యములు 9:1, 2; 22:5; 26:11). అతని మనస్సాక్షి కూడ అతనిని ఖండించలేకపోయింది (అపొస్తలుల కార్యములు 23:1; 24:16; రోమీయులకు 9:1; 2 కొరింథీయులకు 1:12; 2 తిమోతి 1:3), ఏలయనగా అతనికి సరైనదని తోచిన దానినే చేయుచుండెను (అపొస్తలుల

కార్యములు 26:9). వారిలో ఇతర దేవతలను ఆరాధించువారు రాళ్లతో కొట్టబడి చంపబడవలెనని ఇశ్రాయేలు ప్రజల ధర్మశాస్త్రము చెప్పుచున్నది (ద్వితీయోపదేశకాండము 17:1–5). గనుక యేసును ఆరాధించు క్రైస్తవులు మరణించవలసినదే అని బహుశా ఆయన అనుకొని యుండవచ్చును. యేసు అతనికి ప్రత్యక్షము కాక మునుపు, యేసు దైవత్వము కలిగియుండెననిగాని, ఆయన ఆరాధింపబడుటకు అర్హుడనిగాని అతడు నమ్మలేదు.

పౌలు సన్హెడ్రిన్ సభలో, అనగా డెబ్బది మంది సభ్యులుండు యూదులు మహనీయమైన సభలో ఒక సభ్యుడని కొందరనుకొంటారు. "వారిని చంపినప్పుడు నేను సమ్మతించితిని" అని క్రైస్తవులను హింసించుట గూర్చి పౌలు చేసిన ప్రకటన" (అపొస్తలుల కార్యములు 26:10). ఈ నిర్ణాయక అభిప్రాయమునకు గల ముఖ్య కారణమై యున్నది. ఆయన సన్హెడ్రిన్ సభలో ఒక సభ్యుడై యుండినందువలననే 'సమ్మతించాడు' అను వాదమును ఇటువంటి ప్రకటన చట్టబద్ధముగా ధ్రువీకరించుచున్నది.

ఏదిఏమైనా, ఇదే తుది అభిప్రాయము కాదు. సన్హెడ్రిన్ సభకు చెందిన సభ్యులు ధనవంతులైన వృద్ధులు మరియు అత్యధిక ఆదరణము గల పెద్ద మనుష్యులునై యుండి, యెరూషలేములో నాయకులుగా ప్రసిద్ధిగాంచి యుండిరి. అపొస్తలుల కార్యములు 7:58లో పౌలు, ఒక "యౌవనుడు" (*neanias*) అని పిలువబడుచున్నాడు, ఇదే పదము ఐతుకు విషయంలోను (అపొస్తలుల కార్యములు 20:9) మరియు పౌలు యొక్క మేనల్లుని విషయంలోను (అపొస్తలుల కార్యములు 23:17, 18, 22) వాడబడినది. యూదులలో ఒక క్రైస్తవేతరుడుగా ఆయనకు ఉండిన పరపతిని నివేదించుచుండినప్పుడు, ఆయన సన్హెడ్రిన్ సభలో ఒక సభ్యుడని ఎన్నడైనను పేర్కొనలేదు (అపొస్తలుల కార్యములు 22:3–5; 26:4, 5; గలతీయులకు 1:13, 14; ఫిలిప్పీయులకు 3:4–6). ఆయన ఇవ్వగలిగిన సమాచారమంతటినిబట్టి, గతములో యూదా మతము యెడల ఆయనకుండిన అంకితభావము మరియు యూదా సమాజములో ఆయనకుండిన ఉన్నతమైన హోదాకు సంబంధించినంత వరకు ఇది అత్యంత ప్రభావితమైనదై యుండును.

# యేసు క్రీస్తు ఎటువంటి సిలువ మీద మరణించాడు?

సిలువ యొక్క భౌతిక ఆకారము కంటె యేసు మరణమే అత్యంత మహత్వముగలదై యున్నది. ఏదిఏమైనా, యెహోవా సాక్షులు, సిలువ ఆకారము ముఖ్యమైనదను అనుభూతి కలిగియున్నారు. అది దానికి అడ్డంగా ఏ కఱ్ఱయును లేకుండా మామూలుగా నేలలో నాటెడు ఒక వాడియైన కొయ్యయై యుండినదని వారు నేర్పించుదురు. వారి సాహిత్యములో ఈ క్రింది ప్రకటనలుండును:

> యేసు సాంప్రదాయకమైన సిలువ మీద గాక, నిటారుగా నిలువబెట్టబడి యుండిన ఒక గుంజ మీద మరణించాడని నిదర్శనము యొక్క ప్రామాణికత ఈ విధంగా సూచించుచున్నది.[1]

> చిత్రహింస పెట్టబడు గుంజ, ఆయన ప్రక్కలో బల్లెముతో పొడువబడినందుకు యేసు మరణించినటువంటి ఒక సాధనము ... ."చిత్రహింస పెట్టబడు గుంజ" అని న్యూ వరల్డ్ ట్రాన్స్‌లేషన్‌లో అనువదింపబడిన సనాతన గ్రీకు పదము (*stauros*) ప్రాథమికంగా నిటారుగా నేలలో పాతిపెట్టబడిన ఒక గుంజ లేక స్తంభాన్ని సూచించుచున్నది, లిఖితపూర్వకంగా నున్న క్రైస్తవ గ్రీకు లేఖనములు అది అడ్డంగా నున్న కఱ్ఱతో కూడిన ఒక గుంజయై యుండినదని ప్రత్యేకించి పేరుపెట్టుటకు దానిని ఉపయోగించినను ఋజువేదియును లేదు.[2]

సిలువ ఆకారము గూర్చి చెప్పుకొనుటకు సాధ్యమగునను విషయములలో సాంప్రదాయకముగా అత్యధికంగా చెప్పుకొనబడునదొకటున్నది, అది లాటిన్ సిలువ, క్రక్స్ ఇమ్మిస్స (*crux immissa*) – దానికి పైన అడ్డంగా నున్న దూలమునకు మీదగా పొడచుకొని వచ్చుచున్న ఒక ఎత్తైన, నిటారుగా నున్న దూలము: †. క్రక్స్ ఇమ్మిస్స (*crux commissa*), అడ్డంగా నున్న దానికి పైగానున్న ఒక గుంజయై యున్నది, అది గ్రీకు తౌ (*tau*) వంటి రూపముగలదై యున్నది: **T**. క్రక్స్ డెస్క్యుస్సేటా (*crux descussata*), లేక సెయింట్ ఆంద్రూ సిలువ, **X** (ఆంగ్ల అక్షరము "ఎక్స్") ఆకారములో ఉండును. గ్రీకు సిలువ, ఒకే పొడవులో, ఒకదానినొకటి మధ్యలో పరస్పరము చేదించుకొనుచు నిటారుగాను ఆడ్డంగాను ఉండిన దూలముల కలిగియుండినది: **+**.

యేసు సాంప్రదాయకంగా అంగీకరించబడు సిలువ మీద మరణించాడని ఉత్తమమైన నిదర్శనము సూచించుచున్నది. లూకా యొక్క అత్యంత ప్రాచీనమైన చేతిప్రతి నకలులు, "సిలువ" (*stauron*), గ్రీకు అక్షరములు "t" (*tau*) మరియు "r" (*rho*) తో వ్రాయబడినది, ఒక వ్యక్తి సాంప్రాదాయికమైన సిలువ మీద ఉన్నట్లు అగుపించుటకు ఈ రెండును కలుపబడినవి  సిలువను సూచించు పదము యొక్క ఈ అసాధారణమైన ఆకార రూపకల్పన బెక్ అనువాదములో నకలు చేయబడుచు ప్రతినకలు తీయబడినది. దానికి ఈ క్రింది విపులీకరణము ఇవ్వబడినది:

> : ఇది లూకా చేతివ్రాత ప్రతి యొక్క అత్యంత పురాతనమైన పత్రం పపైరస్ 75లో "సిలువ"ను తెలిపిన పదమై యున్నది. ఈ ప్రత్యేక ఆకారములో ఇది లూకా 9:23;

14:27; 24:7లో కనబడును.

గ్రీకు పదమును ఉచ్ఛరించియనట్లయితే, అది *stauron*. కానీ *au* అను అక్షరములు వదిలివేయబడినవి, అవి వదిలివేయబడినట్లు పదమునకు మీదనున్న గీత సూచించును. అప్పుడు సిలువ మీద ఒక తల ఉన్నదను తలంపు కలుగునట్లు, గ్రీకులో ఆకారములో నున్నది, పైన అధ్యారోపణముగా వ్రాయబడును.[3]

పాశ్చాత్య ప్రపంచములో సాంప్రదాయముగా అంగీకరింపబడుచున్నట్టుగా సిలువ ఉత్తమమైన నిదర్శనముపై ఆధారపడి యున్నది. అదొక మామూలు గుంజయై యుండినదని ఊహించుటకైనా ఎటువంటి హేతువు లేదు.

---

సూచికలు

[1]Watchtower Bible and Tract Society of Pennsylvania, *Reasoning from the Scriptures* (Brooklyn, N.Y.: Watchtower Bible and Tract Society of New York, 1985), 90. [2]Watchtower Bible and Tract Society of Pennsylvania, *Aid to Bible Understanding* (Brooklyn, N.Y.: Watchtower Bible and Tract Society of New York, 1971), 1608. [3]William F. Beck, *The New Testament in the Language of Today* (St. Louis: Concordia Publishing House, 1964), v.